# ట్రింగ్ ట్రింగ్...

**-కాకాని కమల**

రాంకుమార్‌కి కొత్తగా టెలిఫోన్ కనెక్షన్ వచ్చింది.

అతనికి చాలా ఆనందంగా ఉంది.

తెల్లపావురంలా టీపాయ్ మీదున్న ఫోనుని చూస్తే అతనికి ముద్దువస్తూంది.

ఫోను కనెక్షన్ నెంబరు వచ్చి కూడా నాలుగు రోజులైంది.

తెలుసున్న ఫ్రెండ్స్ పరిచయస్తులందరికి తనకి టెలిఫోన్ వచ్చిన విషయం తెలిపి నెంబరిచ్చాడు.

దూరంగా స్వగ్రామంలోవున్న తల్లిదండ్రులకి, కర్నూలులోవున్న అక్కకి, ఢిల్లీలోవున్న అన్నయ్యకి కూడా ఉత్తరాలు రాసి తనకి టెలిఫోన్ వచ్చిన విషయం తెలిపి నెంబరు రాశాడు.

ఢిల్లీలోవున్న అన్నకి తప్పించి ఇంకెవరికి ఇంట్లో ఫోను లేదు. అందుకని అన్నకి ఒకసారి ఎస్.టి.డి.లో ఫోనులో మాట్లాడాడు. వదిన్ని పిల్లల్ని సర్దాగా పల్కరించాడు.

రాంకుమార్ ఏడాదిపైగా సిటీ రిజర్వు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు.

అతనికింకా పెళ్ళి కాలేదు.

తల్లి తండ్రి అతనికి సంబంధాలు చూస్తున్నారు. వాళ్ళది వ్యవసాయ కుటుంబం. పాడిపంట పాలెగాళ్ళు పెద్దలోగిలి. స్వగ్రామం ఒదిలి తల్లి తండ్రి పట్నవాసం రారు. వాళ్ళకి సరిపడదు.

ఢిల్లీలో ఉన్నఅన్నయ్య డిఫెన్సులో పెద్ద ఉద్యోగంలో ఉన్నాడు. అతనికి ఓ పట్టాన సెలవు దొరకదు.

అక్క బావ పిల్లలు కర్నూలులో ఉంటారు. వాళ్ళది పెద్ద సంసారం. అక్కకి ఇల్లు ఒదలటం కుదరదు.

అందుకే రాంకుమార్ ఫోన్ వుంటే మంచిదని అప్లయ్ చేశాడు. తెల్సున్న వాళ్ళ ద్వారా తొందరగానే కనెక్షన్ వచ్చింది.

ఒంటరి జీవితంలో ఫోన్ కొత్త స్నేహితుడిలా అనిపించాడు. ఫోన్ వచ్చినప్పట్నుంచి తనకి ఎవరన్నా ఫోన్ చేస్తారేమో అది ఎప్పుడు మోగుతుందా అని ఎదురుచూడసాగాడు. అతను ఎదురు చూసినట్లే ఒకరిద్దరు సరదాగా ఫోన్ చేశారు కూడా.

నిజానికి అతనికి ఎక్కువగా ఫోన్‌తో పనిలేదు.

పగలంతా ఆఫీసులోనే ఉంటాడు.

సాయంత్రం ఇంట్లోవున్న కాస్సేపు పనిగట్టుకొని చేసేవాళ్ళు లేరు.

వున్న కొద్దిపాటి మంది ఆఫీసువాళ్ళే అయినా రాంకుమార్ తనకి తెలియకుండానే ట్రింగ్ ట్రింగ్‌మని మ్రోగే ఫోన్ శబ్దం కోసం ఎదురుచూడటం మానలేదు.

ఆరోజు సాయంత్రం ఆరవుతూంది.

అప్పుడే ఆఫీసునుంచి వచ్చి ఫ్రెష్ అయి వేడిగా టీ కలుపుకుంటున్నాడు రాంకుమార్.

ట్రింగ్ ట్రింగ్ మంటు ఫోన్ మ్రోగింది.

చప్పున స్టౌ కట్టేసి గబగబ వచ్చి రిసీవర్ ఎత్తి 'హలో' అన్నాడు.

"హలో! ఒకసారి సౌదామినిగార్ని పిలుస్తారాండి?-" అవతల్నుంచి ఎవరో అడుగుతున్నారు. ఆ కంఠం చాలా మర్యాదగా హుందాగా ఉంది.

రాంకుమార్ నొసలు చిట్లించాడు.

"సౌదామినా? ఆ పేరు గలవాళ్ళు ఎవరు లేరండి. నా పేరు రాంకుమార్. ఈ ఫోన్ నాది" అన్నాడు.

"సారి" అంటు అవతల వాళ్ళు ఫోన్ పెట్టేశారు.


రాంకుమార్‌కి గొప్ప నిరాశ కలిగింది.

తనకోసం ఎవరో ఫోన్ చేశారనుకుని వచ్చాడు. గొప్ప నిరాశ కలిగింది. కిచెన్‌లోకి వచ్చేసరికి టీ చల్లారిపోయింది.

** ** **

రాత్రి పదిగంటలు కావస్తూంది.

భోజనం చేసివచ్చి విశ్రాంతిగా మంచంలో పడుకొని లార్డ్ బైరన్ రాసిన బుక్ చదవటంలో



విముగ్నమయ్యాడు.

ట్రింగ్ మంటు ఫోన్ మ్రోగింది.

ఈ సమయంలో ఎవరబ్బా? అనుకుంటు గభాల్న లేచి ఫోను ఎత్తి

''హలో'' అన్నాడు.

''హలో సౌదామిని కావాలి'' అవతల్నుంచి వినిపించింది.

రాంకుమార్‌కి ఒళ్ళు మండింది.

''రాంగ్ నెంబర్'' అని ఫోన్ పెట్టేశాడు.

అతనికి చాలా చిరాకేసింది.

ఫోన్ కనెక్షన్ వచ్చి నిండా వారం రోజులు కాలేదు. సౌదామిని కోసం వచ్చిన కాల్సు ఎక్కువగా ఉన్నాయి.

ఇంతకీ ఎవరీ సౌదామిని?

అతనికి చిరాకేసింది.

మూడ్ పాడైంది. మళ్ళా పుస్తకం తెరిస్తే తలకెక్కలేదు.

సౌదామిని అన్న పేరే మనసులో కదులుతోంది.

లైటార్పి కళ్ళు మూసుకొని పడుకున్నాడు.

అతనికి తన ఆఫీసులో పని చేసే కల్పన జ్ఞాపకం వచ్చింది. ఆ అమ్మాయి తన కొలీగ్. ఇంకా పెళ్ళి కాలేదు. వాళ్ళ నాన్న పెద్ద ఆఫీసరు. వాళ్ళకి ఫోనుంది. తనకి ఎందుకో ఆ అమ్మాయంటే ఇంట్రస్టు.

సరదాగా తన నెంబరు ఇచ్చి ఎప్పుడైనా ఫోన్ చెయ్యమన్నాడు.

నవ్వి ఊరుకుంది.

ఈ నాలుగు రోజుల్నుంచి ఆ అమ్మాయి ఫోనుకోసం ఎదురుచూస్తున్నాడు ఆశగా.

కాని రాలేదు.

పోనీ తనే చేద్దామనుకున్నాడు.

కాని వాళ్ళ నాన్నగారు ఎత్తితే బాగుండదేమో— అనిపించి వూరుకున్నాడు.

ఇంట్రస్టు వుంటే ఆమే ఏదారో చూస్తుందికదా అని వూరుకున్నాడు.

ఇలాంటి సమయంలో ఈ రాంగ్ నెంబరు!

** ** **

ఆ మర్నాడు ఉదయం 8 గంటలు దాటుతూంది. పనిపిల్ల ఇల్లు ఊడ్చి శుభ్రం చేసి టీకప్పులు కడుగుతూంది.

రాంకుమార్ బాత్‌రూంలో చేరి కూనిరాగం తీస్తూ స్నానం చేస్తున్నాడు.

ఇంతలో ట్రింగ్ ట్రింగ్‌మని ఫోన్ మోగింది.

నల్లా నీళ్ళ శబ్దంలో అతనికి వినిపించలేదు. కాని పనిపిల్ల అంజమ్మ గబగబ బాత్‌రూమ్ తలుపుమీద కొడుతూ—

''అయ్యా! ఫోను మోగుతూంది ఎత్తనా?'' అంది.

''నీకు వచ్చా?'' అన్నాడు.

''ఆ వచ్చును. వకీలుగారింట్లో వుందికదా? నే చాలాసార్లు ఎత్తినా'' అంది.

''అయితే ఫోన్ తీసి ఎవరు కావాల్నో అడిగి లైన్లో ఉండమను. నేవస్తున్నా'' అన్నాడు గబగబా ఒంటికి, ముఖానికి పట్టించిన సబ్బు కడుక్కొంటు.

కల్పన మనసులో కదులుతోంది.

ఇంతలో పనిపిల్ల మళ్ళీ దబదబ తలుపు మీద శబ్దం చేసింది.

''అయ్యగారూ''

''ఏంది ఫోను తీశావా?''

''తీసినా. ఆరికి ఎవరో సౌదామిని కావాలంట''

రాంకుమార్ భగ్గుమన్నాడు.

''ఫోన్ పెట్టెయ్యి''

బాత్‌రూమ్ టాప్ ఎగిరిపోయేలా గొంతు చించుకున్నాడు.

అసలు ఎవరీ సౌదామిని?

అయినా ఆవిడ కోసం తన నెంబరుకి ఎందుకు చేస్తున్నారు?

ఇంతకు ముందు ఆవిడ ఫోను ఈ నెంబరుమీద ఉందా?

ఇప్పుడుగాని అది తనకి మారిందా?

ఛీ..ఛీ... రాంకుమార్ చల్లటినీళ్ళతో స్నానం చేస్తున్నా ఒళ్ళంత మండినట్లు అయ్యింది.

** ** **

చూస్తూ వుండగానే మరో పదిరోజులు గడిచిపోయింది. ఫోన్ రాంకుమార్‌కి తలనొప్పిగా తయారయ్యింది.

ఫోన్ పెట్టుకున్నా సంతోషం లేదు.

అతనికోసం వచ్చిన ఫోన్సు లేవు సరికదా ఈ సౌదామిని కోసం వచ్చే కాల్స్‌కి జవాబు చెప్పటం కష్టంగా అయ్యింది. రోజుకి నాలుగుసార్లు ఎవరో ఒకరు ఫోన్ చెయ్యటం "సౌదామిని కావాలి" 'సౌదామిని గార్ని పిలవండి' 'సౌదా ఉందా?' 'కెన్ ఐ స్పీక్ టు సౌదామిని?''

రాంకుమార్ కొత్తలో చాలా ఓర్పుగా జవాబు చెప్పాడు. కాని రానురాను అతనిలో సహనం చచ్చిపోయింది. చాలా ఆలోచించి వాళ్లు ఎవరైనా ఆమె కోసం వాళ్ళు ఫోన్ చేస్తే చాలా ఘాటుగా జవాబు చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

అతను ఎదురు చూడకుండానే అరగడియలో ఫోన్ మ్రోగింది.

"హలో!" అన్నాడు.

"సౌదామిని గార్ని ఒకసారి పిలుస్తారా?" అన్నాడు అవతల్నుంచి ఎవరో.

"లేరండి. ఆమె చచ్చిపోయింది" అని చెప్పేసి టప్‌మని ఫోన్ పెట్టేశాడు.

"ఇంక ఎవ్వరూ ఆమెకోసం ఫోన్ చెయ్యరు. ఈ రాంగ్‌నెంబర్ పీడా విరగడైపోయింది" అనుకున్నాడు తేలిగ్గా.

మంచి టీ తాగితేనేగాని ఈ తలబరువు వదల్దు అనుకుంటు కిచెన్‌లోకి వచ్చాడు.

అంతలోనే ట్రింగ్ ట్రింగ్ అని ఫోన్ మ్రోగింది.

ఫోన్ ఎత్తి 'హలో' అన్నాడు. ఆనందంగా కళ్ళన్ని తల్చుకొంటూ

"సౌదామినిగారా..."

అవతలి వ్యక్తి నోటి వాక్యం పూర్తికానేలేదు. "ఆవిడ చచ్చిపోయిందని చెప్పాను కదండి" అన్నాడు తీవ్రంగా.

"అదే! ఆవిడ ఎప్పుడు చచ్చిపోయింది? అసలు ఎలా పోయింది. జబ్బేమిటి? మాకెవరికి ఎందుకు తెలియచెయ్యలేదు. ఎన్ని రోజులైంది పోయి. కనీసం పేపర్లో అయినా వేయించలేదేంటి? ఫ్యూనరల్ ఎప్పుడు జరిగింది..."

ప్రశ్న మీద ప్రశ్న మొదలుపెట్టాడు ఆగకుండా

రాంకుమార్ తల గిర్రు గిర్రున తిరగసాగింది.

"భగవంతుడా?" అనుకుంటు ఫోన్ పక్కన పెట్టి నెత్తిన చెయ్యి పెట్టుకొని నేలన చతికిల పడ్డాడు.

"ఇంక ఇలాంటి ప్రశ్నలతో తనని చంపుకు తింటాడు కాబోలు" అనుకుంటే పెద్దలు కనిపించ సాగారు. *



### ఇష్టం


"మీ కుక్క అలా మీదికి వస్తోంది అరుస్తూ. కనీసం బయట కుక్క వుంది జాగ్రత్త అన్న బోర్డు అయినా పెట్టలేదేం మీరు?"

"మా ఆవిడకిష్టం లేదు."

"ఆవిడ ఎవర్నీ ఇంతదాక కుక్క కరవడం చూడలేదుట మా ద్దామని"

"ఆ..."

—పద్మశ్రీ (నాగారం)

బైద్యనాథ్ శంఖపుష్పి. ఆయుర్వేదంలో ఎంతో కాలంగా పరీక్షలకి నిలచిన దిది - యిది మీ పిల్లలకోసం. ఆధునిక కాలపు చదువుల్లోని ఒత్తిడీ, క్లిష్టమైన పాఠ్యాంశాల పఠనాన్నీ తట్టుకోవడంకోసం ప్రత్యేకంగా తయారుచేయబడినదిది. బైద్యనాథ్ యొక్క ఒక మోతాదును ప్రతి రోజూ యివ్వండి వాళ్ళకి. దాంతో ఏడాది చివరన మరింత మెరుగైన ఫలితాలు వాళ్ళకి చేకూరేలాగ చెయ్యండిక.

బైద్యనాథ్ శంఖపుష్పి

ఇప్పుడు ప్రతి రోజూ ఏడాదంతా క్రమంతప్పకుండా

మరింత మెరుగైన ఫలితాలకోసం




△ shells-1363.94

బైద్యనాథ్

శంఖపుష్పి

ముమ్ముందుకు సాగేందుకు ఆయుర్వేదపు ఉపాయం



"జీవ మార్గము నీవు నాకు తెలియజేసెదవు"
(కీర్తన 16:11)

THE WAY TO LIFE

"జీవానికి మార్గం"

(ఉచిత బైబిల్ కరస్పాండెన్సు కోర్సు)

"జీవానికి మార్గం" అనే మా ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సుకు మిమ్మల్నందర్నీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. ఆణిముత్యాల్లాంటి అమూల్య దైవవాక్కుల్ని, చక్కటి చిత్రాలతో సులభతర శైలిలో అందంగా ఆరు చిన్న పాఠాలతో మీకోసమే పొందుపరచాం. విజేతలకు ఓ యోగ్యతా పత్రాన్ని, దాంతోబాటు ఓ క్రొత్త నిబంధన గ్రంథాన్ని ఉచితంగా పంపిస్తాం.

ఈరోజే మాకు రాయండి:

భక్తి మార్గానికి—ముక్తి బాటకు

మా అడ్రస్:

'జీవానికి మార్గం'
P.O. Box 2018,
Secunderabad-3 A.P.

(CA – 4652)